

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం | 11 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 7

## ప్రజావాణి కార్యక్రమంతో సమస్యలు త్వరితగతిన పరిష్కారం



**సూర్యాపేట సెప్టెంబర్ 11 మనం ప్రతినిధిః** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చే ధరఖాస్తుదారులకు త్వరితగతిన సమస్య పరిష్కారమవుతుందని జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం పోలీస్ గ్రీవెన్స్‌డే సందర్భంగా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరిండంలో బాధితులకు న్యాయం చేయడం దీనికి వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే చట్ట వ్యతిరేకంగావ్యవహరిస్తు శాంతి భద్రతల పరిస్థితులకు భంగం కల్గించే వారిపట్ల, మహిళలపై జరిగే వేధింపుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. నేటి గ్రీవెన్స్‌డే కార్యక్రమానికి 14 పిర్యాధులు అందినట్లు పేర్కొన్నారు.

# టెట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలిః కలెక్టర్

**సూర్యాపేట సెప్టెంబర్ 11 మనం ప్రతినిధిః**

ఈ నెల 15 నుండి జిల్లాలో నిర్వహించే టెట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. సోమవారం టెట్ పరీక్ష నిర్వాహణ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... జిల్లాలోని పేపర్ (1) సూర్యాపేటలో 30, కోదాడ 1, మొత్తం 31 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 7200 మంది సూర్యాపేట, కోదాడ 197 మంది మొత్తం 7397 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. పేపర్(2) పరీక్షకు సూర్యాపేటలో 28, కోదాడలో 1, మొత్తం 29 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం అభ్యర్థులు 6664 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసున్నారని తెలిపారు. ఉదయం పేపర్ (1) 09ః30 నుండి 12ః00 వరకు, మద్యాహ్నం పేపర్(2) 02ః30 నుండి 05ః00 గంటలకు వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాలు, నిరంతర విద్యుత్, త్రాగునీరు, ఎఎన్ఎమ్‌లతో మెడికల్ స్టాళ్లను ఏర్పాటు చే యాలని, కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను తప్పక అమలు చేయాలని ఆదేశించారు. 31 మంది చీఫ్ సూపరిండెంట్లు, 123 మంది హాల్ సూపరిండెంట్లు, 309 మంది ఇన్విజిలేటర్స్‌లను నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్‌లు ప్రియాంక, వెంకట్‌రెడ్డి, ఎఎస్పీ నాగేశ్వర్రావు, డీఈఓ అశోక్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



# వైభవంగా 2వరోజు ముత్యాలమ్మ జాతర

**– ముత్యాలమ్మతల్లి– మద్దిరావమ్మతల్లి– అంకమ్మతల్లి పూజలు – ప్రత్యేక ఆకర్షణగా ప్రభబండ్లు**

**హుజూర్‌నగర్,సెప్టెంబర్11, మనంన్యూస్ః**

హుజూర్‌నగర్ పట్టణంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నిర్వహించే ముత్యాలమ్మజాతర రెండవ రోజు సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. చిన్న ముత్యాలమ్మతల్లి– మద్దిరావమ్మతల్లి–అంకమ్మతల్లి లను పట్టువస్త్రాలతో, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేధపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ముందుగా స్థానిక బొడ్రాయి సమీపంలో కొబ్బరికాయలు కొట్టి జాతరను ప్రారంభించారు. డప్పుల నృత్యాలతో, సాంప్రదాయ పద్ధతిలో పట్టణంలోని ప్రముఖులు, రైతులు యువకులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్యూలైన్ ద్వారా దర్శించుకున్నారు. మహిళలు బోనాలు ఎత్తుకుని అమ్మవారికి తీర్ధప్రసాదాలు, మొక్కులు చెల్లించారు. రంగురంగుల కాగితాలతో, పట్టుచీరలతో ఏర్పాటు చేసుకున్న ప్రభలను అందంగా తీర్చిదిద్ది, విద్యుత్‌ధీపాలతో అలంకరించి డీజే నృత్య ప్రదర్శనతో అత్యంత ఉత్సాహంగా ముత్యాలమ్మ దేవాలయం చుట్టూ ప్రభబండ్లను తిప్పారు. వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా



ఏర్పాటు చేశారు.

**అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు......**

ముత్యాలమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని సోమవారం ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మున్సిపల్ గెల్లి అర్చనరవి దంపతులు, వైస్‌చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్స్, నాయకులు చిట్యాల అమర్‌నాధ్‌రెడ్డి, అట్లూరి హరిబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు తండు సైదారత్నం, గుండా రమేష్, వేముల నర్సయ్య, కంచర్ల అరవిందరెడ్డి, తండు ప్రసాద్, దొడ్డా నర్సింహరావు, పొనుగుపాటి అశోక్, అమ్మవారిని దర్శించుకున్నారు.



**ప్రత్యేక బందోబస్త్....**

రెండువ రోజు ముత్యాలమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకునే భక్తులకు, ఆలయం చుట్టు ప్రదర్శనలు చేసే ప్రభబండ్లకు ఎటువంటి అటకం కాలగకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు తీసుకున్నారు.

# సత్వరమే ఆర్జీలను పరిష్కరించాలిః కలెక్టర్



**సూర్యాపేట సెప్టెంబర్ 11 మనం ప్రతినిధిః**

ప్రతి సోమవారం జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ధరఖాస్తులను అధికారులు అర్హత మేర సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్‌డేలో భాగంగా ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... జిల్లాలలోని మండలాల, గ్రామాల పరిధిలో పరిష్కారం కానీ సమస్యలను ప్రజలు సోమవారం నిర్వహించే ప్రజావాణికి తీసుకువస్తారని, ఆ సమస్యలను సంబంధిత జిల్లా అధికారులు వాటి అర్హత మేర పరిష్కారం చూపాలని సూచించారు. ప్రతి నెల ప్రజావాణి ధరఖాస్తులపై రివ్యూ మీటింగ్ నిర్వహించి ఎన్ని సమస్యలకు పరిష్కారం చేశామనేది కూడా చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఎక్కువగా భూ సమస్యలకు సంబంధించే ధరఖాస్తులు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి భూ సమస్యలు 36, ఇతర శాఖల సంబంధించి 3, మొత్తం 39 ఆర్జీలు అందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్‌లు ప్రియాంక, వెంకట్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి కిరణ్, ఎఎస్పీ నాగేశ్వర్రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## వైష్ణవి సూపర్‌మార్కెట్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే

2 లో

2 మనం
Follow : @Manamnews
మంగళవారం | నల్లగొండ
12 | 09 | 2023
www.manamnews.com
epaper.manamnews.com
నల్లగొండ

## కార్పోరేట్ల కంపెనీలకు లక్షల కోట్లుమాఫీ

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 11 మనం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ల కంపెనీలకు లక్షల కోట్లు రుణాలను మాఫీ చేస్తు, రైతులకు మాత్రం రుణాలను మాఫీ చేయడంలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అధిక ధరలు- నిరుద్యోగాన్ని వ్యతిరేకిస్తు పార్టీ కార్యాలయం నుండి శంకర్ విలాస్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రోజుకురోజు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధర లు విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో గోరంత తగ్గించి ప్రజలను మోసం చేయాలని ప్రయత్నం నడుస్తుందని ఆరోపించారు. దేశాన్ని తాకట్టు పెట్టే పనిలో మోడీ ప్రభుత్వం ఉందని, అన్ని ప్రభుత్వ ఆస్తులను అమ్మి దేశభక్తి చెప్పడం దొంగదొంగా అన్నట్లు ఉందన్నారు. రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయమాటలతో కాలం నడిపిస్తున్నారని, నిత్యవసర ధరలను రాష్ట్రప్రభుత్వం తగ్గించకుండా కాలం వెళ్లదీస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని, పేద మద్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నెమ్మది వెంకటేశ్వర్లు, యాదగిరిరావు, మట్టి పెల్లి సైదులు, చెరుకు ఏక లక్ష్మీ పాల్గొన్నారు.




## వైష్ణవి సూపర్‌మార్కెట్ ప్రారంభం

**హుజూర్‌నగర్,సెప్టెంబర్11, మనంన్యూస్:** పట్టణంలోని కోదాడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వైష్ణవి సూపర్‌మార్కెట్ ను సోమవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను అమ్మాలని యాజమాన్యాన్ని కోరారు. దినదినాభివృద్ధి చెందుతున్న హుజూర్‌నగర్ పట్టణంలో సూపర్‌మార్కెట్లు, షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి సూపర్‌మార్కెట్ యాజమాన్యం రాచమడుగు వెంకటేశ్వర్లు, రాచమడుగు రాఘవయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, వినియోగదారులు పాల్గొన్నారు.



## ఆధార్ తప్పనిసరి

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 11 మనం న్యూస్:** ఈ నెల 15 నుండి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో క్రయ విక్రయాలు జరిగనున్నట్లు మార్కెట్ కార్యదర్శి ఫసియోద్దిన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈ నామ్ పద్దతిలో రైతులు మార్కెట్‌కు తీసుకువచ్చే ఉత్పత్తులను అమ్ముకునేందుకు వచ్చే సమయంలోనే ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్‌ఖాత పుస్తకం జిరాక్స్‌తో రావాలని తెలిపారు. రైతులకు చెల్లించే డబ్బు సరాసరి బ్యాంక్ ఖాతలో జమఅయ్యే విధంగా ఆన్ లైన్ చేయబడుతున్నట్లు పేర్కొన్నారు.

## వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం: ఎమ్మెల్యే

**తిరుమలగిరి సెప్టెంబర్ 11 మనం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాలులో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాష్ట్రం ఏర్పాటు కాకముందు సిఎం కేసిఆర్ ముందుచూపుగా విద్య,వైద్య, వ్యవసాయరంగాలను తీర్చిదిద్దాలనే ఒకప్రణాళి రూపోందించారని, అందులో భాగంగానే మనఊరు, మనబడి ద్వారా రూ. 8వేల కోట్లను కేటాయించి, దశలవారిగా పాఠశాలలో మౌళిక వసతులను కల్పించి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో 1002 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్‌దేనని, అదేవిధంగా వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్, పంటపెట్టుబడి బీమా కల్పించాలని, గ్రామాలలో మెరుగైన వైద్యం కోసం పల్లె దవఖానాలను తీసుకువచ్చి పేదలకు వైద్యం అందేలా సర్కార్ చర్యలు చేపట్టడం తెలిసిందేనని అన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమరుగొమ్ములస్నేహలత, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతురాజు రజిని, నాయకులు రఘునందన్‌రెడ్డి, ఎమ్మార్వో రమణారెడ్డి, ఎంఈఓ శాంతయ్య, ఎంపిఓ మారయ్య, యాకయ్య, సురేష్, రమేష్, పాల్గొన్నారు.



## రైతులకు రుణమాఫి చేసిన ఘనత కేసిఆర్‌ది

**తుంగతుర్తి సెప్టెంబర్ 11 మనం న్యూస్:** అన్నదాతలకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సోసైటిలో రుణమాఫి పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... 517 మంది రైతులకు గాను రూ. 1,68 కోట్లు పంపిణి చేసినట్లు, మిగిలిన 252 మంది రైతులకు త్వరలో పంపిణి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోడైరెక్టర్ యాదగిరి, రవీందర్‌రెడ్డి, పెండెం యాదగిరి, సిఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ఉద్యమకారులకు సంక్షేమ పథకాల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించాలి

### గద్దరు అన్న యాదిలో సభకు యువత కదం తొక్కాలి

**నడిగూడెం, సెప్టెంబర్11(మనం న్యూస్):** అక్టోబర్01న కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే గద్దరు అన్న యాదిలో సంస్మరణ సభకు యువత కదం తొక్కాలని ఓయూ జేఏసీ నాయకులు కందుల మధు పిలుపునిచ్చారు. సోమవారం నడిగూడెంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం తొల దశ నుండి మలిదశ వరకు జీవితాలను త్యాగం చేసిన ఉద్యమకారుల కుటుంబాలకు సంక్షేమ పథకాల్లో 50శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమ కారులను గుర్తించిన రాజకీయపక్షాలకే భవిష్యత్తులో తమ మద్దతు ఉటుందని వెల్లడించారు. ప్రజా సంఘాలు ఉద్యమ కారులను గుర్తించే రాజకీయ పక్షాలు అక్టోబర్1న జరగబోయే గద్దర్ అన్న యాదిలో సభలో భాగస్వాములు కావాలన్నారు. అమరుడుఐన నడిగూడెం విద్యార్థి నాయకుడు కనకరాజు తెలంగాణ ఉద్యమంలో తమతో పోరాటం చేశాడని ఆయన పోరాటానికి చిహ్నంగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఓయూ అధ్యక్షులు ఎన్ఎం శ్రీకాంత్‌యాదవ్, మండల కోఆర్డినేటర్లు మోసిన్, మురళి, వినోద్, రావినాయక్, వీరబాబు, నవీన్, గోపి, సాయి, గోపి, క్రాంతికుమార్, సాయి పలువురు ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.



## రైతులకు అందుబాటులో యూరియా

**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్11 (మనం న్యూస్):** రైతులకు అందుబాటులో యూరియా లబిస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్ అన్నారు. సోమవారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని గ్రోమోర్, భవ్యశ్రీ ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. జిల్లాలో యూరియా కొరత లేదన్నారు. మంగళవారం మండలానికి 100టన్నుల యూరియా వస్తుందని కాలావాల్సిన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి శశిధర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## 11 నుండి 17 వరకు సాయుధ పోరాట ఉత్సవాలు

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 11 మనం న్యూస్:**
నెల 11 నుండి 17వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సాయుధ పోరాట ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని ధర్మబిక్షం భవన్ నుండి కామ్రేడ్ ధర్మబిక్షం విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... తెలంగాణలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన విరోచిత పోరాటమే సాయుధపోరాటమని, నాటి పోరాటంలో దాదాపు 4500 మందిప్రాణ త్యాగాలు చేశారని, సూమారు 10వేల ఎకరాల భూమిని పంచిపెట్టారని పేర్కొన్నారు. నేటి తరాల విద్యార్థులకు పాఠ్యాపుస్తకాలలో సాయుధపోరాట చరిత్రను చేర్చాలని, వారి ఆశయ సాధనకోసం ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మేకల శ్రీనివాస్, లత్తు, ఆశోక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## చెట్ల పొదల్లో ఆడ శిశువు

**ఆత్మకూర్(ఎస్), సెప్టెంబర్11 (మనం న్యూస్):** మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో చెట్ల పొదల్లో ఆడ శిశువు సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి వదిలేసి పోయినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల సమాచారంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు గాయాలతో ఉన్న శిశువును సూర్యాపేట హాస్పటల్‌కు వైద్య నిమిత్తం తరలించారు. వివరాలు తెలియాల్సి ఉంది.



## గుంటలను పూడ్చుడానికి రూ. 10వేలు సహాయం

**తిరుమలగిరి సెప్టెంబర్ 11 మనం న్యూస్:** పట్టణంలోని 5వ వార్డు జంగాల కాలనీలో మెయిన్ బజార్ వర్షంతో గుంటలు ఏర్పడి ఇబ్బందులు పడుతున్న తీరు దృష్టిలో పెట్టుకుని, గుంటలను తత్కాలికంగా పూడ్చుడానికి మున్సిపల్ చైర్ పర్సన్ పోతురాజు రజిని సొంతంగా రూ. 10 వేలను కాలనీ వాసులకు సోమవారం అందజేశారు.



## బొల్లంపల్లిలో అంగన్‌వాడీ ఆయా పోస్టును భర్తీ చేయాలి

**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్11(మనం న్యూస్):**

జాజిరెడ్డిగూడెం మండలం బొల్లంపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా పోస్టును భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు కేసాని రాహుల్ అన్నారు. ఖాళీగా ఉన్న పోస్టును వెంటనే భర్తీ చేయాలని కోరారa

# నాంపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని అంబేద్కర్ చౌరస్తలో రాస్తారోకో

**– మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్**




**నాంపల్లి, సెప్టెంబర్ 11(మనం న్యూస్) :** మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలని ఏర్పాటుచేయాలని రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా %దీజీవీ% జిల్లా ప్రధానకార్యదర్శి మానుక వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నాంపల్లి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి నాంపల్లి అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. గిరిజన గ్రామాలకు సంబంధించి, బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన నిరుపేద విద్యార్థులు ఉన్నటువంటి మండలం ఇలాంటి సందర్భాలలో పై చదువుల కొరకై దూర ప్రాంతాలకు వెళ్లలేక ఆర్థిక ఇబ్బందులు ఎదురై చదువుకు దూరం అవుతున్న విషయాన్ని ప్రభుత్వం ఇకనైనా గుర్తించాలన్నారు.నాంపల్లి మండల ప్రజల ఓట్లతోటి గెలిచిన వివిధ గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులారా నాంపల్లి అభివృద్ధికి మీరు కట్టుబడి ఉన్నట్లయితే స్థానిక ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చి నాంపల్లి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థుల చదువుకు సహకరించగలరు లేని సందర్భంలో ఈ ప్రాంత ప్రజలను ఏ విధంగా అయితే మోసం చేస్తున్నారో ప్రజలకు వివరిస్తూ ఎన్నికలలో మీ పతనాన్ని భారతీయ జనతా యువ మోర్చా తీసుకుంటుంది.రానున్న రోజులలో సంత కాల సేకరణతో భారతీయ జనతా యువమోర్చా ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కోశాధికారి పానుగంటి మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,వల్లపు కోటేష్,కోశాధికారి చింతల శంకర్,కార్యవర్గ సభ్యులు జక్కల శివ, నాంపల్లి శివ, సోషల్ మీడియా ముదిగొండ సైదులు, కలగొని గణేష్, పంగ శేఖర్,పెండోట శ్రీకాంత్, ముక్కముల మహేష్, మొండికార్ సంతోష్, అంజలి, కృప కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూమి బుక్తి విముక్తి కోసం సాగిన మహత్తర పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం

**– నెల్లికంటి సత్యం సిపిఐ జిల్లా కార్యదర్శి**

**చిట్యాల, సెప్టెంబర్ 11(మనం న్యూస్ ):** భూమి బుక్తి విముక్తి దున్నేవాడిదే భూమి అనే నినాదంతో సాగిన మహోత్తర పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అని సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం తెలంగాణ సాయుధ రైతంగ పోరాటాల వార్షికోత్సవ సందర్భంగా గుండ్రా%శీ%పల్లి గ్రామంలోని అమరవీరుల స్మారక స్తూపం దగ్గర నివాళులర్పించారు. ఈసందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సాయుధ రైతంగ పోరాటం భూస్వాములు జాగిర్దారులు దేశ్ముఖలకు వ్యతిరేకంగా నాలుగువేల మంది అమరవీరుల రక్త తర్పున తడిసిన నేల తెలంగాణ అని గుర్తు చేశారు.ఈ పోరాటాన్ని బిజెపి చరిత్రను వక్రీకరణ చేయడంలో భాగంగా హిందూ,ముస్లింల పోరాటంగా చిత్రీకరణ చేయడము సిగ్గుచేటు అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న అమరవీరులకు పెన్షన్లు రాకుండా అడ్డుకున్న బిజెపి ఇవాళ తెలంగాణ అమరవీరుల స్మరించడము అంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లే అని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర కల్గిన గుండ్రా%శీ%పల్లి చరిత్ర ను పాఠ్యాంశాలు చేర్చాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సెప్టెంబర్ 17న అధికారిక%శీ%గా నిర్వహించాలని డిమాండ్ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వాలా మాట తప్పి సమైక్య నినాదం పేరుతో ర్యాలీ నిర్వహించడం అవమానకరం అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చెరగని చరిత్రని ప్రపంచ చరిత్రలో లిఖించబడ్డ మహా ఉత్తరమైన పోరాటమని అమరుల త్యాగాలు వృధా కావని అన్నారు. ఈ ప్రాంతంలో తెలంగాణ సాయుధ పోరాట కేంద్రం గుండ్రా%శీ%పల్లి గ్రామంలో 200 మంది అమరులైనటువంటి గ్రామం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ శ్రావణ్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు బోల్లుగిరి నరసింహ,గురుజ రామచంద్రం నల్లపురాజు రామలింగయ్య, జిల్లా సమితి సభ్యులు బోడిగె సైదులు, నల్పరాజు సతీష్, సూర్గి చలపతి, ఎం డి అక్బర్, పెండ్యాల శంకర్, జిల్లా




సత్యం, ఎం డి జహంగీర్, జిల్లా యాదయ్య,బి లాలు మాజీ జెడ్పిటిసి గోసుకొండ లింగయ్య, పల్లె యాదయ్య, బరిగెల వెంకటేష్, జిల్లా లక్ష్మణ్ శంకర్ రెడ్డి, కేతరాజు అంజయ్య, బోడిగే బక్క శెట్టి, సర్గాల అశోక్, ఎరువుల రాములు, రెడపాక శేఖర్, సిహెచ్ ఉషయ్య, షరీఫ్, వెంపటి శీను తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

**– టీయూడబ్ల్యూజే హెచ్143 అధ్యక్షుడు నకిరికంటి నాగేంద్రబాబు**



**అనంతగిరి సెప్టెంబర్11 (మనం న్యూస్):** అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలనీ టీయూడబ్ల్యూజే హెచ్143 అనంతగిరి మండల అధ్యక్షులు నకిరికంటి నాగేంద్రబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా జర్నలిస్ట్ వృత్తిని నమ్ముకుని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజాసమస్యలు పరిష్కారంలో ముందుంటున్న జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బూర సత్యనారాయణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాసరావు, టీయూడబ్ల్యూజే నియోజకవర్గ ఉపాధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి తూనం సాయి తేజ నకిరికంటి కరుణాకర్ టి సత్యనారాయణ మురళి ఉపేందర్ వినయ్ కుమార్ జి రాము సతీశ్ రవి ఇరుగు వెంకటేశ్వర్లు శ్రీరామ్ రవి తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో ఘనంగా మాల కులస్తుల ముత్యాలమ్మ బోనాల పండుగ.





**మునుగోడు సెప్టెంబర్ 11(మనం న్యూస్) :** మండల కేంద్రంలో మాల కులస్తులు ముత్యాలమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు..డప్పు చప్పులతో బ్యాండ్ మేళాలతో ఊరేగింపుగా నృత్యాలు చేస్తూ గాంధీనగర్ నుండి స్థానిక రామాలయం ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు పాల్గొని పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ల కృష్ణయ్య, గాదరి శరణార్థి ,గోలి చెన్నకేశవులు, గోలి మారయ్య,ముచ్చపోతుల నర్సింహా, నీరుడు రామలింగయ్య, పెరుమాళ్ల నర్సింహా, పెరుమాళ్ల రామలింగయ్య,బెల్లం శివయ్య,ముచ్చపోతుల బాలరాజు,రామదాసు,శ్రవణ్,కృష్ణయ్య,శ్రీధర్,శ్రీను,సాయి,శ్రీకాంత్,రమేష్,ం ాజు,రాజీవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల మున్సిపాలిటీలో వైకుంఠదామం త్వరలో పూర్తి

**– మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి**



**చిట్యాల, సెప్టెంబర్ 11(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపాలిటీ లో నూతనంగా నిర్మిస్తున్న వైకుంఠధామం వారం రోజుల్లో గా పూర్తవుతుందని సోమవారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తెలిపారు. అనంతరం జరుగుతున్న పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్లకు నాణ్యత లోపం లేకుండా చూడాలని ఆయన కోరారు.చైర్మన్ వెంట మున్సిపల్ కమిషనర్ రామ దుర్గా రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, మున్సిపల్ ఏ ఈ గౌతమ్, కౌన్సిలర్ల కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, నాయకులు పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, పోలేపెల్లి సత్యనారాయణ, చిత్రగంటి ప్రవీణ్, జోగు శ్రీకాంత్, కాంట్రాక్టర్ శ్రవణ్ కుమార్ ఉన్నారు.

# ఘనంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల పండుగ



**చిట్యాల, సెప్టెంబర్ 11(మనం న్యూస్ ):** చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలోని గౌడ కులస్తులందరూ భక్తిశ్రద్ధలతో శ్రీ కంఠమహేశ్వర స్వామి, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవత, వనదేవత లకు బోనాలు సమర్పించడం జరిగింది. ఆటపాటలతో సంబరాలతో గ్రామ ప్రజలంతా పాల్గొనడం జరిగింది. భక్తిశ్రద్ధలతో గ్రామ ఆడపడుచులందరూ పాల్గొని బోనాలు సమర్పించి గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండా లని, సకాలంలో వర్షాలు కురిసి రైతులకు మేలు జరగాలని, ఆ దేవుళ్లను వేడుకొని మొక్కులు చెల్లించడం జరిగింది. తాళ్ల వెల్లంల గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, గౌడ కుల సంఘం పెద్దలు దగ్గరుండి ఏర్పాట్లు చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలంతా పాల్గొన్నారు.

# పెద్ద అడిశర్లపల్లి మండలం లో పంచాయతీరాజ్ సబ్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**పెద్ద అడిశర్లపల్లి ఆగస్టు:11(మనం న్యూస్) :** సోమవారం పిఏపల్లి మండల కేంద్రంలో పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం అనతికాలంలోనే ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ యంత్రాంగం భాగస్వామ్యంతో సమష్టి కృషితో నేడు తెలంగాణ అన్నిరంగాల్లో అత్యద్భుతంగా ఫలితాలను సాధించింది దేశానికే రోల్ మాడల్గా తెలంగాణ మారిందని ఆయన తెలిపారు. పరిపాలన వికేంద్రీకరణ కోసం తెలంగాణ రాష్ట్రంలో నూతన జిల్లాలను, మున్సిపాలిటీలను, మండలాలను, గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో నూతన కలెక్టరేట్లు,ఎస్పీ ఆఫీసు, మండల పరిషత్ ఆఫీసు, గ్రామపంచాయతీ భవనాలు నిర్మించుకొని ప్రజలందరికీ సుపరిపాలన అందిస్తున్నామని తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరిగింది అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అందిస్తున్న ఆసరా సాయం జీవితాల్లో వెలుగునిస్తుంది. అత్యధికంగా పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ఆయన అన్నారు. చేతి వృత్తులు చేసుకుని జీవిస్తున్న



వెనకబడిన తరగతుల వారికి లక్షరూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. సమైక్య రాష్ట్రంలో ఆగమైన తెలంగాణ,స్వరాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది అని ఆయన తెలిపారు. వైద్య రంగంలో ఎంతో పురోగతి సాధిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు. ప్రతీ గడపకు సంక్షేమన్ని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి,%ూాజూ% చైర్మన్ వెల్లుగురి వల్లపు రెడ్డి,పంచాయతీ రాజ్ డీఈ రామచంద్ర రెడ్డి,స్థానిక సర్పంచు గొర్ల సైదమ్మ శ్రీనివాసు యాదవ్,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నర్సింహ,%ూాజూ% వైస్ చైర్మన్ సిరానవడా శ్రీను,బిఆర్ఎస్ మండల కార్యదర్శి తోటకురి పరమేష్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మునగాల అంజి రెడ్డి,తెర మణిపాల్ రెడ్డి,మహేందర్,లచ్చి రెడ్డి, రంగారెడ్డి,శీలం శేఖర్ రెడ్డి,రమావత్ చందు,ఎర్ర యాదగిరి,రమావత్ జగన్, జటావత్ స్వామి బీమా,రవి,శ్రీ రాములు,అచ్యుత్ కర్ణయ్య,రమేష్,శివాజీ, నాయక్ ,నిరంజన్,రహిమ్,పంచాయతీ రాజ్ ఏఈలు,గ్రామ సర్పంచులు,పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు యూనియన్ బ్యాంక్ ఎప్పుడు సిద్ధమే...

**కోదాడ,సెప్టెంబర్ 11మనం న్యూస్:** కోదాడ పట్టణంలో గల యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని బ్యాంక్ జోనల్ హెడ్-చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ కారే భాస్కర్ రావు,జనరల్ మేనేజర్ శ్రీ ఎం రవీంద్ర బాబు,బ్యాంక్ రీజినల్ హెడ్ శ్రీ ఏ హనుమంత రెడ్డి అన్నారు..ప్రస్తుతం ఉన్న యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ ను సోమవారం నూతన ప్రాంగణంలోకి మార్పు చేశారు. పట్టణ డి.ఎస్.పి ప్రకాష్,పట్టణ సీఐ శ్రీ రాము చేతుల,ప్రముఖ వైద్యుల సుబ్బారావు చేతులు మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ... బ్యాంక్ గత చరిత్ర గురించి వివరించారు. ఖాతాదారుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ఋణ,డిపాజిట్ పథకాలను బ్యాంక్ అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే మారుతున్న ఆర్థిక వ్యవస్థలో ఖాతాదారుల అవసరాలను గుర్తించి వారికీ మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం పట్టణంలో వారి యొక్క ఖాతాదారుల కోసం కస్టమర్ ఔట్రీచ్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రస్తుతం ఖమ్మం రీజినల్ ఆఫీస్ మొత్తం 3000 కోట్లకు పైగా డిపాస్పిట్స్ కలిగి 5000 కోట్లకు పైగా ఋణాలు ఇచ్చినట్లు తెలిపారు. బ్యాంక్ ఎల్లప్పు డూ ఖాతాదారుల ఉన్నతి కోసమే పని చేస్తుంది అని చెప్పారు. బ్యాంక్ ఆధ్వర్యం లో యూనియన్ వారి శక్తి మరియు స్వయం సేవ సంఘాలతో మహిళలకు ఋణాలను అందచేయ డం తో పాటు వారి లో చైతన్యం తీసుకొచ్చేందుకు వివిధ కార్యక్రమాలను చేపడుతున్నాం అని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్వయం సేవ సంఘములకు 20 కోట్ల ఋణాలు మరియు ఇతర ఖాతాదారులకు 50 కోట్ల



రూపాయల గృహ,బంగారం, పారిశ్రామిక, వ్యవసాయ ఋణాలను మంజూరు చేశారు . రైస్ మిల్లులకు వారి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక పథకాల ద్వారా ఋణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ రవీంద్ర,బ్రాంచ్ మేనేజర్ సౌజన్య,డిప్యూటీ రీజినల్ హెడ్ శ్రీ ప్రకాష్ బాబు,డిప్యూటీ రీజినల్ హెడ్ శ్రీ సుందర కృష్ణ,అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ జేవీ రావు,బ్యాంక్ మేనేజర్ లు,సిబ్బంది మరియుఖాతాదారులు పాల్గొన్నారు

# పైలాన్ కాలనీలో షార్ట్ సర్క్యూట్ వల్ల ఫ్యాన్సీ షాప్ దగ్ధం

**- పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి**

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 11 మనం న్యూస్:** సోమవారం నాడు నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ బస్టాండ్ సమీపంలో ఉన్నటువంటి లింగం ఫ్యాన్సీ షాప్ తెల్లవారు జామున సుమారు3.15 నిమిషాల సమయంలో షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైనట్లు స్థానికుల సమాచారం ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి సంఘటన ఎలా జరిగిందన కోణంలో ఆయన ఆరా తీశారు ఆస్తి నష్టం అంచనా వేశారు సుమారు 1,50,000 వరకు ఉంటుందనరు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఈ విధంగా జరగడం దుఖణదారుడు లింగానికి తీరని లోటని, బాధితులకు తగిన పరిహారం అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి నా వంతు కృషి చేస్తానన్నారు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని ఆయన అన్నారు ఇలాంటి సంఘటనలు చిన్న వ్యాపారానికి కోలుకోలేని తీవ్ర నష్టం కలిగించడం మానసికంగా కృంగదీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై నిజనిర్ధారణ



చేయాల్సిందిగా స్థానిక అధికారులు కోరినారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ ముఖ్య సలహాదారుడు శరత్ రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ఆశ వర్కర్స్ కు కనీస వేతనం పద్దెనిమిది వేలు ఇవ్వాలి



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 11, (మనం న్యూస్ ):**ఆశ వర్కర్స్ కు కనీస వేతనం 18000 నిర్ణయించి అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని సీపీఎం అడవిదేవుల పల్లి మండల కో కన్వీనర్ కొర్ర శివ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంకేంద్రం లో మాట్లాడుతు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇస్తున్న పారితోషకాలను 18000 లకు పెంచి ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని, పారితోషం లేని అదనపు పనులు ఆశాలతో చేయించకూడదని, ఆశలకు పని భారం తగ్గించాలని పెండింగ్ లో ఉన్న కరోనా రిస్క్ అలవెన్స్ బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ కు ప్రమాద బీమా ,పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రసూతి సెలవులు పైన సర్కులర్ ను వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించింది. బెనిఫిట్స్ అతి తక్కువ నిర్ణయించడం వేతనాలు పెంపు ఇతర సమస్యల పైన ప్రభుత్వం స్పందించలేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్స్ తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు రాబోతున్న సమయంలో ఆశ వర్కర్స్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయకుండా ఆలస్యం చేయడం వల్ల ఆశ వర్కర్స్ ఆందోళన చెందుతున్నారు. తక్షణమే ఆశ వర్కర్స్ ల సమస్యలను పరిష్కారం చెయ్యక పోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

# చెక్కుల పంపిణీ కార్యక్రమం



**పెద్ద అడిశర్లపల్లి ఆగస్టు11 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి,వల్లపు రెడ్డి,ఎమ్మార్వో శ్రీనివాసరావు,స్థానిక సర్పంచ్ గోర్ల సైదమ్మ శ్రీనివాస్,రెవెన్యూ సిబ్బంది హాలీం అచ్యుత్,రవి, పిఎ.సి.ఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్,సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదగొని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



**మునుగోడు సెప్టెంబర్ 11(మనం న్యూస్) :** మునుగోడు మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మాధగొనీ వెంకటేశ్వర్లు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆర్డిఓ ఆఫీస్ ను ఏర్పాటు చేయాలని మండలాన్ని మున్సిపాలిటీగా ప్రకటించాలని సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో దీక్ష కొనసాగించారు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో. సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, తోట నరసింహ చారి, మాదిగోనీ నరేందర్ గౌడ్, అక్కెనపల్లి సతీష్, నేరటి మల్లేష్ యాదవ్, జీడిమెట్ల రవీందర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాటల రచయితగా ఎదగడానికి ప్రభుత్వ పాఠశాలే కారణం

## -సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్

**మనం మోత్కూర్ :** ప్రభుత్వ పాఠశాలల్లో నే విద్యార్థుల సంపూర్ణ వికాసం చెందుతుందని విద్యార్థుల ప్రగతికి ప్రభుత్వ పాఠశాలలే వేదికలని సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని పాటిమట్ల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పాటిమట్ల పాఠశాలలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు ముక్కంల లింగమల్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ పాఠశాలలో పనిచేసి రిటైర్ అయిన ఉపాధ్యాయులను మళ్లీ పాఠశాలకు పిలిచి సన్మానించడం వినూత్న కార్యక్రమం అని ఇలాంటి కార్యక్రమం చేపట్టిన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. తన ఉన్నతికి, తాను పాటల రచయితగా ఎదగడానికి ప్రభుత్వ పాఠశాలే కారణమని విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడంలో పాటిమట్ల ఉపాధ్యాయులు ముందుంటారని అభినందనలు తెలిపారు. ఆత్మీయ అతిథి యాదగిరి లక్ష్మి మాట్లాడుతూ గురువులను సన్మానించుకోవడం గొప్ప సంస్కారం అని గురువు యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో ముందుగా పాటిమట్ల పాఠశాలలో పనిచేసే దివంగతులైన ఉపాధ్యాయులకు నివాళులర్పించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కొప్పుల



రవీందర్ రెడ్డి వనం శాంతి కుమార్ ఆకవరం వల్లభాయ్ అండెం సుధాకర్ రెడ్డి సోలిపురం వెంకట్ రెడ్డి జి రాజిరెడ్డి అండెం వెంకట్ రెడ్డి తొగిటి నరసింహాచారి కొల్లోజు నరసింహాచారి మిరియాల కృష్ణమూర్తి పాఠశాల ఉపాధ్యాయులు బి.వీరాచారి వీ. నరేష్ టి ఉప్పలయ్య కే కృష్ణవేణి కె.రామానుజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణ



**భువనగిరి, సెప్టెంబర్ 11(మనం న్యూస్):** సోమవారం నాడు జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు భాస్కరరావు ప్రజల నుండి 16 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని వారు జిల్లా అధికారులను ఆదేశించారు. ఇందులో రెవెన్యూ శాఖ 12, మున్సిపాలిటీ 2, జిల్లా పంచాయతీ, పోలీసు శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



**త్రిపురారం, సెప్టెంబర్ 11 మనం న్యూస్:** త్రిపురారం మండలం,సీత్యా తండా(అప్పలమ్మ గూడెం)లో తండా వాస్తవ్యులు ధనవత్ దేవుసింగ్ నాయక్ గారి కుమారుడు రాంబాబు - సింధు వివాహ రిసెప్షన్ మహోత్స వానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన లినల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి వీరితోపాటు మాజీ జడ్పీటిసి ధనవత్ ధన్ సింగ్ నాయక్ ,విద్యార్థి నాయకుడు రమవత్ వినోద్ కుమార్ నాయక్, మండల యువజన నాయకు లు ధనవత్ రవి నాయక్, మరియు తండా వాసులు పాల్గొన్నారు.

# పీవీ శ్యాంసుందర్రావు అధ్యక్షతన బిజెపి ముఖ్య నాయకుల సమావేశం

**భువనగిరి, సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాంసుందర్రావు అధ్యక్షతన సోమవారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా మేర మట్టి- మేరీ దేశ్ కార్యక్రమాన్ని, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ జి తలపెట్టిన బస్సు యాత్ర గురించి మరియు సెప్టెంబర్ 17 విమోచన దినాన్ని ఉద్దేశించి సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తగా నియమితులైన జిల్లా ఇన్చార్జ్ జె శ్రీకాంత్, పార్లమెంట్ ప్రభారి అట్లూరి రామకృష్ణకు స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, పాశం భాస్కర్, హరి శంకర్ గౌడ్, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, వీరారెడ్డి, నర్ల నర్సింగ్ రావు , చిక్క కృష్ణ, లింగస్వామి, కిసాన్ మోర్చా రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, చందా మహేందర్ గుప్తా ,మాయ దశరథ , శేఖర్, సీఎన్ రెడ్డి, డి ఎల్ ఎన్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, లావణ్య , వైజయంతి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాదరాజు ఉమాశంకర రావు, ఉడుత భాస్కర్, జంగారెడ్డి, చొక్కా రెడ్డి, నల్లమస శేఖర్, కౌన్సిలర్స్, రత్నపురం బలరాం, జనగాం కవిత నరసింహ చారి, శ్రీశైలం పాల్గొన్నారు.

# నీటి రహిత కాలువలుగా మారిన పిల్లాయ్ పల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువలు : నూనె వెంకట్ స్వామి



**చిట్యాల, సెప్టెంబర్ 11(మనం న్యూస్ ):** గత 25 సంవత్సరాలుగా పాలకుల మోసానికి పరాకాష్ఠగా పిల్లాయ్ పల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువలు మారాయని, క్రింద ఎవరు ఎన్ని కాలువలు తీసినా, నిజాం నిర్మించిన కత్వలను తొలగించి గేట్లు పెంచకుండా కాలువల్లో నీరు పారదనీ, ఆనాటి వరకు కాలువల్లో గాలే ప్రవహిస్తుందని, కేసీర్ గుండ్రాంపల్లి సభలో ప్రకటించిన 250 కోట్లు విడుదల చేయనందునే ఈ పరిస్థితి దాపురించిందని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి అన్నారు. సోమవారం చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి వద్ద నున్న పిల్లాయ్ పల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువల వద్ద నిరసన తెలియజేస్తూ మాట్లాడారు.ఇందులో పిఆర్పిఎస్ నాయకులు వరికల్ గోపాల్, ఎర్రమాద శ్రీనివాస్ పటేల్, చిట్టిమల్ల శ్రవణ్ కుమార్ యోధ, ఉయ్యాల లింగ స్వామి గౌడ్, కందాల చంద్రారెడ్డి, సురిగి మల్లారెడ్డి, సామ పాపిరెడ్డి, సిరిగిరి యుగేంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భవాని రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి

**భువనగిరి, సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** భువనగిరి పట్టణం 21వ వార్డులో భవాని రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఆలయంలో స్వామి వారికి భువనగిరి శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం



ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు.

# ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న డీసీసీ



**అడవిదేవులపల్లి :** అడవిదేవులపల్లి మండలం పరిధి లోని ముదిమాణిక్యం గ్రామపంచాయతీ లో ముత్యాలమ్మ తల్లి తిరునాళ్ల పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారంవిద్యుత్ దీపాలతో అలరించిన ప్రభాబండ్లు పలువురుని ఆకట్టుకొన్నాయి. ఈ సందర్భంగా పండుగ జాతరకు సోమవారం ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీసీసీ అధ్యక్షులు కేతవత్ శంకర్ నాయక్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి నారు. ఆయన ముత్యాల అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమావత్ బాలునాయక్ ,రామంజి ,కృష్ణ వెంకటేశ్వర్లు ,గ్రామ శాఖ అధ్యక్షులు చిరంజీవి పాల్గొన్నారు.

# గొర్రెల పంపిణీ యూనిట్లను అందించిన ఎంపీపీ కర్ణాటీ స్వామి యాదవ్

**మునుగోడు సెప్టెంబర్ 11(మనం న్యూస్) :** మండల పరిధిలోని జక్కలవారి గూడెం గ్రామంలోని లబ్ధిదారులకు మంజూరైన గొర్రెల యూనిట్లను సోమవారం రోజున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులైన వారికి ఎంపీపీ కర్ణాటి స్వామి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు ఎంతగానో కృషి చేసింది అన్నారు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని గొల్ల కురుమలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కల శ్రీను, లింగస్వామి, ముత్యాలు,



గోపాల్, జక్కల లింగస్వామి, వెంకన్న లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ, సెప్టెంబర్ 11(మనం న్యూస్):** అరూర్ గ్రామం అప్పారెడ్డిపల్లికి చెందిన సుక్క శోభ అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి పరామర్శించి పంజాల రామాంజనేయులు గౌడ్ సహకారంతో పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, గ్రామ ఉపసర్పంచ్ చుక్క ముత్యాలు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సుంకిశాల పరమేష్, కసర బోయిన లింగయ్య యాదవ్, కొల్లూరి నరసింహ, ఎలిమినేటి పెంటయ్య, పులుగొల్ల స్వామి, చుక్క సత్తయ్య, కొల్లూరి వినోద్, ముప్పిడి ప్రసాద్, చుక్క రఘు, చుక్క నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ౹చండూరు:చండూరు మున్సిపాలిటీలో ప్రగతి పరుగులు

**– శరవేగంగా కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులు – కొనసాగుతున్న అంతర్గత డ్రైనేజీ పనులు**
**– సాధారణ ఎన్నికలకు ముందే పూర్తయ్యేలా ప్రణాళిక – చండూరు మున్సిపాలిటీలో 30 కోట్లతో అభివృద్ధి పనులు**

**చండూరు –సెప్టెంబర్ 11 (మనం న్యూస్ ) :** రానున్న సాధారణ ఎన్నికలకు ముందే రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ అంతర్గత డ్రైనేజీ ఏర్పాటు చేసి మున్సిపాలిటీ అందంగా తీర్చిదిద్దాలనే పట్టుదలతో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పనులను పర్యవేక్షిస్తున్నారు. దీనిలో భాగంగా మునుగోడు బైపాస్ రోడ్ లో ఒక బ్రిడ్జి మరియు పోలీస్ స్టేషన్ సమీపంలో మరొక బ్రిడ్జి నిర్మించి అంతర్గత డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నారు. ప్రస్తుతం నల్గొండ రోడ్ లోని భారత్ పెట్రోల్ బంక్ నుండి చౌరస్తా వైపు రోడ్డుకు ఇరువైపులా అంతర్గత డ్రైనేజీ పనులు చేపడుతున్నారు. ఇప్పటికే రోడ్డుకు ఇరువైపులా దుకాణాల ముందు ఉన్న అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు తొలగించేలా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా రోడ్డు మధ్య నుంచి ఇరువైపులా 50 ఫీట్ల వరకు నిర్మాణాలు తొలగించాలని దుకాణాల యజమానులకు ఇప్పటికే మున్సిపల్ అధికారులు తెలియపరిచినారు. లిమారనున్న మున్సిపాలిటీలి లిరూపురేఖలులి :. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచినప్పటి నుండి నాలుగేళ్ల పాటు నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడింది. కానీ ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థి గెలవడంతో ప్రజల కు అభివృద్ధిపై తిరిగి ఆశలు చిగురించాయి దానికి అనుగుణంగానే ఇప్పుడు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్రధాన రహదారిని విస్తరించి మధ్యలో సెంట్రల్ లైటింగ్ అంతర్గత డ్రైనేజీ ఏర్పాటు చేయనున్నడంతో రాబోయే రోజుల్లో మున్సిపాలిటీ రూ పు రేఖలు మారనున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. లితీరనున్న ట్రాఫిక్ కష్టాలులి : చండూరు మున్సిపాలిటీ వాణిజ్యపరంగా అభివృద్ధి చెందడంతో నిత్యం



చుట్టుపక్కల గ్రామాల నుండి అనేకమంది ప్రజలు వివిధ పనుల నిమిత్తం ఇక్కడికి వస్తు పోతూ ఉంటారు. దీంతో నిత్యం రోడ్డు రద్దీగా ఉండడంతోపాటు వాహనదారులు ప్రజలు అనేక రకాల రవాణా సమస్యలు ఎదుర్కొంటున్నారు. శు క్రవారం రోజు అయితే ప్రజల ట్రాఫిక్ కష్టాలు చెప్పరాని విధంగా ఉండేవి కానీ రోడ్డు విస్తరణ వలన ట్రాఫిక్ కష్టాలు తీరబోతున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## హిందూ వ్యతిరేకి ఉదయనిధి స్టాలిన్ ను కఠినంగా శిక్షించాలి

**– బిజెపి జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాంసుందర్రావు**



**భువనగిరి, సెప్టెంబర్ 11(మనం న్యూస్):** హిందూ ధర్మంపై అవమానంగా మాట్లాడిన హిందూ వ్యతిరేకి ఉదయనిది స్టాలిన్ ను కఠినంగా శిక్షించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ పి.వి శ్యాంసుందర్ రావు డిమాండ్ చేస్తూ సోమవారం స్టాలిన్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్యామ్ సుందర్ రావు మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కరొన, మలేరియా, వైరస్ తో పోల్చి హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన ఉదయనిది స్టాలిన్ పై తగిన చర్యలు తీసుకోవాలని తెలియచేస్తూ, బేషరతుగా హిందు సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, పాశం భాస్కర్, హరి శంకర్ గౌడ్, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, నర్ల నర్సింగ్ రావు, చందా మహేందర్ గుప్తా, మాయ దశరథ, లింగస్వామి, శేఖర్, సీఎన్ రెడ్డి, డి ఎల్ ఎన్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, లావణ్య, వైజయంతి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాదరాజు ఉమశంకర రావు, ఉడుత భాస్కర్, కౌన్సిలర్స్ రత్నపురం బలరాం, జనగాం కవిత నరసింహ చారి, కపిల్, శ్రీశైలం, సంతోష్ , నగేష్ , నరేష్, దిలీప్, మణికంఠ, వీరన్న, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లలకు కనీస వేతనం ఇవ్వాలి

**–పివి మాల మహానాడు అధ్యక్షుడు శ్రవణ్.**

**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 11, మనం న్యూస్ :** ఆశ వర్కర్స్ కు కనీస వేతనం పద్దెనిమిది వేలు నిర్ణయించి అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని పివి మాల మహానాడు మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షుడు చప్పిడి శ్రవణ్. డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఈ సందర్భంగా అయన మాట్లాడుతు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇస్తున్న పారితోషకాలను 18000 లకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, పారితోషం లేని అదనపు పనులు ఆశాలతో చేయించకూడదని, ఆశలకు పని భారం తగ్గించాలని పెండింగ్ లో ఉన్న కరోనా రిస్క్ అలవెన్స్ బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ కు ప్రమాద బీమా ,పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రసూతి సెలవులు పైన సర్కులర్ ను వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించింది. బెనిఫిట్స్ అతి తక్కువ నిర్ణయించడం వేతనాలు పెంపు ఇతర సమస్యల పైన ప్రభుత్వం స్పందించలేక పోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్స్ తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు రాబోతున్న సమయంలో ఆశ వర్కర్స్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయకుండా ఆలస్యం చేయడం వల్ల ఆశ వర్కర్స్ ఆందోళన చెందుతున్నారు. తక్షణమే ఆశ వర్కర్స్ ల సమస్యలను పరిష్కారం చెయ్యక పోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

## నిరుపేద విద్యార్థినికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**మోత్కూర్, సెప్టెంబర్ 11, మనం న్యూస్ :** మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన నిరుపేద విద్యార్థిని వైయ ప్రవళిక గత రెండు ఏళ్ల క్రితం తండ్రిని కోల్పోయింది తల్లి వసంత కూలి పనులు చేస్తూ బిఎస్సి నర్సింగ్ చదివిస్తుండగా తృతీయ సంవత్సరం ఫీజు కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ దృష్టికి మర్రి అనిల్ నల్ల ప్రభాకర్ దబ్బిటి శైలజ తీసుకెళ్లడంతో స్పందించిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ 20వేల రూపాయల నగదును పంపించారు ఈ కార్యక్రమంలో రెండవ బూత్ ఇంచార్జ్ మర్రి అనిలు మాజీ నీటి సంఘం చైర్మన్ ముదిరాజ్ సంఘం మాజీ చైర్మన్ నల్ల ప్రభాకర్ టిఆర్ఎస్ మహిళా నాయకురాలు దెబ్బేటి శైలజ సోమవారం అందజేశారు గుంటి దేవా మరి ఆనందం కట్ట ఇంద్ర జ్యోతి కూచంపల్లి నరసయ్య చేతరాశి వెంకన్న గుంటి రమేష్ మండల సోమయ్య తదితరులు పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా శిలుముల సాయికుమార్

**మర్రిగూడ, సెప్టెంబర్ 11, మనం న్యూస్ :** మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన శిలుముల సాయికుమార్ ను మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియామక పత్రాన్ని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బేత వెంకటేష్ యాదవ్ మర్రిగూడ లో అందజేశారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతు నా నియామకానికి సహకరించిన టి పి సి సి రాష్ట్ర రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్ వాడీ టీచర్లను పర్మినెంట్ చేయాలి..!

**– సమ్మె చేపట్టినన్ని రోజులు ఉచిత భోజనం అందిస్తాం..!**
**– మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ సెప్టెంబర్ 11 (మనం న్యూస్) :** చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులతో పాటు ఇతర సేవలను అందిస్తున్న అంగన్ వాడీ టీచర్లను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఎం కేసీఆర్ ను మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ ఎదుట అంగన్ వాడీ ఎంప్లాయిస్ చేపట్టిన నిరవధిక సమ్మెకు సీఐటీయూ, ఏఐటీయూసీ , సీపీఐ సీపీఎం, జేఏసీ, సీపీఐ నేతలతో కలిసి కాంగ్రెస్ శ్రేణులు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా మున్సిపల్ కాంగ్రెస్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో అంగన్ వాడీలకు నెలకు రూ. 26 వేలు చెల్లించాలని చెప్పారు. వీరికి పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలను వర్తింప చేయాలన్నారు. డిమాండ్ల సాధనలో భాగంగా అంగన్ వాడీల సమ్మెకు తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఉద్యోగులు ఎన్ని రోజులు సమ్మె చేస్తే అన్ని రోజుల వరకు మధ్యాహ్నం ఫ్రీ భోజనం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్, డీసీసీ ప్రధాన కార్యదర్శి నాగు నాయక్, మస్తాన్ నాగరాజు , ఫయుం, సీపీఎం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బి కార్ మల్లేశ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇన్ టైంలో యూరియా సరఫరా..!

**– డీ ఎస్ వో వెంకటేశ్వర్లు**



**మిర్యాలగూడ సెప్టెంబర్ 11 (మనం న్యూస్) :** వరి సాగు చేస్తున్న రైతులకు ఇన్ టైంలో యూరియా సరఫరా చేయాలని డీఎస్ వో వెంకటేశ్వర్లు ఆదేశించారు. సోమవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం ఇండస్ట్రియల్ జోన్ లో ఉన్న మార్క్ ఫైడ్ గోదామును సివిల్ సప్లై డీఎం నాగేశ్వర రావు తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం గోదాములో 1600 టన్నుల యూరియా స్టాక్ ఉన్నట్లు చెప్పారు. గోదాములో ఉన్న స్టాక్, సప్లయ్ రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు. డీలర్లకు, సొసైటీలకు కేటాయించిన యూరియాను ఆయా డీలర్లకు సొసైటీలకు రెగ్యులర్ గా సరఫరా చేయాలన్నారు. ప్రణాళిక ప్రకారం రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలన్నారు. రైతులను ఇబ్బందులు పెడితే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. వారి వెంట సివిల్ సప్లై డీటీ ఎస్ కె జావేద్, ఆర్ ఐ సురేందర్ సింగ్ ఉన్నారు.

# ధాన్యం కొనుగోలులో గొల్లగూడ పిఏసిఎస్ రాష్ట్రంలోని మొదటి స్థానం

## – నూతన భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కంచర్ల



**నల్లగొండ సెప్టెంబర్ 11 ( మనం న్యూస్ ) :** వరి ధాన్యం కొనుగోలు విషయంలో పట్టణంలోని గొల్లగూడ పిఏసిఎస్ రాష్ట్రంలో మొదటి స్థానంలో తెలిసిందని వారి చేసిన కృషి అభినందనీయమని స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో సోంత భవనం లేనందున రామగిరి సెంటర్ ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గొల్లగూడెం నూతన భవనానికి సోమవారం పిఎసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నరాజు తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు పాలకమండలి సిబ్బంది పనిచేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులు అందించడం తోపాటు గోల్డ్ లోన్ రెండు కోట్ల 50 లక్షలు అందించడం జరిగింది అని తెలిపారు. ప్రభుత్వం మాఫీ చేసిన లక్ష రూపాయలు రుణమాఫీని వెంటనే రైతులకు అందజేసి కొత్త రుణాలను రెన్యువల్ చేయాలని బ్యాంకు నిర్వాహకులకు సూచించారు. కెసిఆర్ సారధ్యంలోనే పిఎసిఎస్ లు అభివృద్ధి చెందయాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి, కిరణ్ కుమార్, జిల్లా అడిట్ ఆఫీసర్ గోలి శ్రీనివాస్, డైరెక్టర్లు రుద్రాక్షి వెంకన్న, సయ్యద్ హాశం, దోటి అంజయ్య, తక్కెళ్ళ రేణుక, గుజ్జల జనార్ధన్ రెడ్డి, సెక్రటరీ కె అనంత రెడ్డి, 48 వ వార్డు కౌన్సిలర్ యామ కవిత దయాకర్, సర్పంచ్ పబ్బతి రెడ్డి రవీందర్ రెడ్డి, గుండెబోయిన జంగయ్య, టీఆర్ఎస్ నాయకులు బాషపాక హరికృష్ణ, ఈశం లింగయ్య, కోడుదల లింగయ్య, పెరిక యాదయ్య, ఆవుల అంజయ్య, మంద శివయ్య, పాల్గొన్నారు.

# అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ ఆపదలో భరోసా..!

## – బీఆర్ ఎస్ నేత రక్త దాత..

**మిర్యాలగూడ సెప్టెంబర్ 11 (మనం న్యూస్) :** నిరంతరం వార్డు ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారం అభివృద్ధి పనుల్లో నిమగ్నమయ్యే ఆ బీ ఆర్ ఎస్ నేత, అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆపదలో ఉన్న గర్భిణీ మహిళకి తన రక్తం అందించి మరోసారి తన సేవ గుణాన్ని చాటుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం సూర్యాపేట జిల్లా జాన్ పహాడ్ పరిధి చెరువు తండా వాసి బానావత్ శిరీష కు నెలలు నిండటంతో కాన్పు నిమిత్తం స్థానిక పద్మావతి ప్రైవేట్ ఆస్పత్రిలో జాయిన్ చేశారు. పరీక్షించిన వైద్యులు ఆమెకు బ్లడ్ తక్కువ గా ఉందని బ్లెడ్ ఎక్కించాలని సూచించారు. ఈ నేపథ్యంలో గర్భిణీ మహిళకు రక్తం అవసరం ఉందని మిత్రుని స్టేటస్ లో గుర్తించిన మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీ కౌన్సిలర్, అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సాధినేని స్రవంతి శ్రీనివాసరావు ఆస్పత్రికి చేరుకొని బ్లెడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర యాక్సిడెంట్ల వేళ ఆపదలో ఉన్నవారికి రక్తం దానం చేసి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మిర్యాలగూడకు చెందిన బొడ్డు నరేష్ సేవ్ లైఫ్ బ్లడ్ ఆర్గ నైజేషన్ తో పాటు పలువురు యువత ప్రత్యేకంగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో వారిలో స్ఫూర్తిని ప్రోత్సాహం నింపే విధంగా తానే స్వయంగా రక్తదానం చేసినట్లు చెప్పారు. ఎవరికి ఏ అవసరం ఎదురైన తమకున్న పరిధిలో స్పందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమములో నక్క శ్రీనివాస్, నక్క పాపయ్య, ఇక్బాల్, దొంగరి శివ కుమార్, వరకాల సురేష్ పాల్గొన్నారు.



### పోలీస్ గ్రీవేన్స్ లో ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అపూర్వ రావు

**– ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి**

**– బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి**

**నల్గొండ –సెప్టెంబర్ 10 (మనం న్యూస్ ) :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరిం చే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి: సర్పంచ్ శ్రీదేవి శ్రీనివాస్



**చింతపల్లి సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్ పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామం లోని ముత్యాలమ్మ దేవాలయంలో బోనాల పండుగ పురస్కరించుకొని సోవ ువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో పండగలు జరుపుకోవడం చాలా అభినందనీయమన్నారు.

# క్వాలిటీ కంట్రోల్ రూమ్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కంచర్ల



**నలగొండ, సెప్టెంబర్ 11( మనం న్యూస్ ) :** నల్గొండ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యనిర్వాహక క్వాలిటీ కంట్రోల్ రూమ్ కార్యాలయాన్ని సోమవారం నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను అధికారులు శాలువాలతో సత్కరించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తెలంగాణ ప్రభుత్వం అధునాతనంగా అన్ని వసతులతో కూడిన భవనాలను, కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, జడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, కనగల్ జడ్పిటిసి చిట్ల వెంకటేశం, కనగల్ ఎంపీపీ కరీం పాష, జిల్లా పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కొప్పు రాంబాబు, ఈ ఈ దయాకర్ రెడ్డి, డిప్యూటీ డి ఈనాగయ్య, చెన్నకేశవులు రవికుమార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 18 నుండి గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

## – ఉత్సవ సమితి అధ్యక్షులు నేతి రఘుపతి




**నల్గొండ– సెప్టెంబర్ 11 (మనం న్యూస్) :** 18 నుండి గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అవుతాయని ఉత్సవా సమితి అధ్యక్షులు నేతి రఘుపతి అన్నారు. సోమవారం పట్టణంలోని టీపాస్ కార్యాలయంలో గణేష్ ఉత్సవ సమితి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ భక్తి భావంతో నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా , అధికారుల సూచన ప్రకారం మండపాల వద్ద నిబంధనలు పాటించాలని, ఇప్పటికే జిల్లా స్థాయి పీస్ కమిటీ సమావేశంలో నవరాత్రి ఉత్సవాల సమీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు, పట్టణంలో దాదాపు 1000 విగ్రహాల ప్రతిష్ట ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆమంచి రాజలింగం ప్రధాన కార్యదర్శి మామిడి శ్రవణ్, బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, బండారు ప్రసాద్, వీరెల్లి చంద్రశేఖర్, నీరజ, ప్రదీప్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# తెరటప్పల్లి లో ఘనంగా బీరప్ప స్వామి బోనాలు



**చండూర్ –సెప్టెంబర్ 11 (మనం న్యూస్ ) :** గట్టుప్పల్ మండలం తెరట్ పల్లి గ్రామంలో కురుమ కుల దైవం అయినా బీరప్ప స్వామి కీ ఈరోజు ఘనంగా బోనాలు తీయడం జరిగింది. తెరట్ పల్లి గ్రామనీకి ఎల్లవేళలా బీరప్ప స్వామి దీవెనలు ఉండాలని గ్రామం మొత్తం పాడిపంటలతో మరియు ఆయురారోగ్యాలతో ఉండాని బీరప్ప స్వామి కరుణాకటాక్షం ఎల్లవేళలా గ్రామ ప్రజలపై ఉండాలని భక్తి శ్రద్ధలతో కురుమలు బోనాలు తీయడం జరిగింది. ఈ కార్యక్రమనీకి ముఖ్య అతిదులుగా చండూర్ ఎంపీపీ పల్లె కళ్యాణి, చండూర్ మండల ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు గొరిగే సత్తయ్య కురుమ, కురుమ యువచైతన్య సమితిగట్టుప్పల్ మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్ కురుమ, పెద్దకురుమ బండ నరేందర్ కురుమ, చేలోజీ బండ యాదయ్య కురుమ,సంఘం అధ్యక్షులు మలిగె జంగయ్య కురుమ, అచ్చిన రాములు కురుమ,గ్రామప్రజలు కురుమ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ కమిటీ ఎన్నిక



**చండూరు– సెప్టెంబర్ 11 (మనం న్యూస్ ):** నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ %ాదీజ% విభాగం అధ్యక్షులు జిల్లాపల్లి పరమేష్, గారి ఆదేశాల మేరకు చండూర్ మున్సిపల్ %ాదీజ% అధ్యక్షులు గండూరి నరసింహ ముదిరాజ్, మరియు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పన్నాల లింగయ్య యాదవ్, మరియు %×చీఖజ% మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు %వీణ% రఫీ ఆధ్వర్యంలో సోమవారం రోజు కమిటీ వేయడం జరిగింది చండూర్ మున్సిపల్ ఉపాధ్యక్షులు గుంటి మధు, బొమ్మకంటి మల్లేష్, జనరల్ సెక్రెటరీ ఇడికూడ నరేందర్, సహాయ కార్యదర్శి ఎర్రజల్ల నాగేందర్, వేంపాటి సంతోష్, కార్యవర్గ సభ్యులు సంగేపు మల్లేష్ , కట్ట వెంకటేశం, కట్ట అశోక్, కొన్యాల వెంకటాచారి కొన్యాల పరమేష్, నియమితులైనారు.